జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
ఆదివారం 04 అక్టోబర్ 2026 పేజీలు:06







## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి శ్రీనివాసులు

**ఆలంపూర్ అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

అలంపూర్ నియోజకవర్గ మాజీ జడ్పీటీసీ వడ్డేపల్లి శ్రీనివాసులు కర్నూలు బళ్లారి చౌరస్తాలోని కేశవ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన లక్ష్మీనారాయణ కుమారుడి జన్మదిన వేడుకలకు మిగతా 2 లో

## పట్టభద్రులను కలసి గ్రామ గ్రామాన

# ఓటు నమోదు చేయించాలి

**-పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమంపై నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బాసు హనుమంత నాయుడు బాసు శ్యామల,స్పోర్ట్స్ అథారిటీ మాజీ**

**- చైర్మన్ డా.అంజనేయ గౌడ్- మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్. కేశవ్**



**గద్వాల (ప్రజా జ్యోతి) అక్టోబర్ 03:**

బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గద్వాల జిల్లా కేంద్రంలో హైదరాబాద్, రంగారెడ్డి,మహబూబ్ నగర్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎన్నికలు,ఓటర్ల నమోదు కార్యక్రమంపై గద్వాల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు శనివారం అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా డా.అంజనేయ గౌడ్ హాజరయ్యారు. అనంతరం,పార్టీ శ్రేణులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బాధ్యతగా వ్యవహరించాల్సిన వ్యూహాలను దిశా నిర్దేశం చేశారు.

మిగతా 2 లో







## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం:ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

**మల్దకల్ అక్టోబర్ 03(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

రైతుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.మల్దకల్ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో నిర్వహించిన శనగ విత్తనాల పంపిణీ,పంట సాగుపై అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రైతులకు శనగ విత్తనాలను పంపిణీ చేశారు.అనంతరం వ్యవసాయ శాఖ అధికారులు,శాస్త్రవేత్తలు రైతులకు శనగ సాగు విధానం,పంటల ఎంపిక,సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చే పంటలపై అవగాహన కల్పించారు. మిగతా 2 లో

# పట్టభద్రులను కలసి గ్రామ గ్రామాన ఓటు నమోదు చేయించాలి

మొదటిపేజీ తరువాయి







పట్టుభద్రుల విషయంలోవారు మాట్లాడుతూ,ఎమ్మెల్సీ ఎన్నికలు సాధారణ ఎన్నికలకు సెమీ ఫైనల్ లాంటిదని, ఉద్యోగులు,నిరుద్యోగులు తమకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వల్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని గుర్తుచేశారు.ఓటరు నమోదు ప్రక్రియను కార్యకర్తలు చేయాలని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని నవంబర్ 2023 వరకు ఏదైనా యూనివర్సిటీలో డిగ్రీ అర్హత పొందినవారు అర్హులని ఓటరు నమోదుకు నవంబర్ 6 తుది గడువు ఉంటుందని,ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు.పట్టభద్రులందరూ తాజాగా ఓటు నమోదు చేసుకోవాలని పార్టీ శ్రేణులు గ్రామగ్రామానా పట్టభద్రులతో కలిసి నమోదు చేయించాలని,43 నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్సీ ఎన్నిక జరుగుతుందని అభ్యర్థి విషయంలో పార్టీ నిర్ణయం శిరోధార్యమని,ఎమ్మెల్సీ విజయంతో ప్రభుత్వానికి చెంప చెల్లుమనించాలని వారు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు కౌన్సిలర్లు మరియు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం:ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్యే మాట్లాడుతూ,వర్షాభావ పరిస్థితులు,నీటి కొరత కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి రైతుల పంటలకు అవసరమైన నీటిని విడుదల చేయించినట్లు పేర్కొన్నారు.రైతులు పంటలు సాగు చేసుకునేందుకు,వారికి గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందన్నారు.రైతులు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న, ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చే పంటలను సాగు చేసేలా వ్యవసాయ శాఖ అధికారులు,శాస్త్రవేత్తలు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని,రైతుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్,పీఏసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి,మాజీ ఎంపీపీ రాజారెడ్డి,మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి,జిల్లా సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి,విక్రమ్ సింహారెడ్డి,చక్రధర్ రెడ్డి,దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ ప్రహల్లాద రావు,మాజీ వైస్ ఎంపీపీ వీరన్న,జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్,గ్రామ సర్పంచులు,వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి శ్రీనివాసులు

మొదటిపేజీ తరువాయి

ముఖ్య అతిథిగా హాజరై బాబును ఆప్యాయంగా ఆశీర్వదించి, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బాబు కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించి, వారి ఆనందాన్ని పంచుకున్నారు.అనంతరం కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన విందులో పాల్గొని, ఆతిథ్యాన్ని స్వీకరించారుఈ కార్యక్రమంలో నాయకి బిచుపల్లి, నాయకి ఆంజనేయులు, రమేష్,మల్లేష్,మరియు తదితరులు పాల్గొన్నారు.

# 100% సబ్సిడీపై వేరుశెనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు

**ఆలంపూర్ అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గం, ఎర్రవల్లి మండలం ధర్మవరం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వంవ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రబీ 202627 సీజన్‌కు 100 శాతం సబ్సిడీపై వేరుశెనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు ముఖ్య అతిథిగా హాజరై రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ రైతుల పెట్టుబడి భారం తగ్గించేందుకు ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు అందిస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి దిగుబడులు సాధించాలని కోరారు. అదేవిధంగారైతుల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో రైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# కిరాణం బంక్ లో అర్ధరాత్రి మంటలు

**ఆలంపూర్ అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

అయిజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామ బస్టాండ్‌లో ఉన్న కుమ్మరి వెంకటన్నకు చెందిన కిరణం బంకులో అర్ధరాత్రి మంటలు చెలరేగి పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో సుమారు రూ.2 లక్షల మేర ఆస్తి నష్టం జరిగింది. ఈ ప్రమాదం షార్ట్ సర్క్యూట్ కారణంగానే బంకులో మంటలు చెలరేగాయని గ్రామస్తులు చెబుతున్నారు.






# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ‘పాలమూరు టు ప్రజాభవన్’ పాదయాత్ర

- ఈ నెల 10న పాదయాత్రకు అనుమతి ఇవ్వాలి.. పోలీస్ ప్రొటెక్షన్ కల్పించాలి

- జిల్లా ఎస్పీ జానకికి వినతి పత్రం.. సానుకూలంగా స్పందించిన ఎస్పీ

**మహబూబ్‌నగర్ అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి బ్యూరో):** ఏళ్ల తరబడి జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్న వర్కింగ్ జర్నలిస్టుల ఇళ్ల సమస్యను పరిష్కరించడంతో పాటు తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ నెల 10న నిర్వహించనున్న ‘పాలమూరు టు ప్రజాభవన్’ పాదయాత్రకు అనుమతి, పోలీస్ బందోబస్తు కల్పించాలని టీ డబ్ల్యూ జే ఎఫ్ జర్నలిస్టులు జిల్లా ఎస్పీ దరావత్ జానకిని కోరారు. పాదయాత్రకు పోలీసుల అనుమతి కోరుతూ శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జర్నలిస్టుల ప్రతినిధి బృందం ఎస్పీకి వినతి పత్రం అందజేసింది. జర్నలిస్టుల సమస్యలను వివరించి, ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా పాదయాత్ర నిర్వహించనున్నామని తెలిపారు.



**ఏళ్లుగా ఎదురుచూపులే.. సొంతింటి కోసం పోరాటం:**

ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మంగళగిరి యాదగిరి మాట్లాడుతూ.. అనేక సంవత్సరాలుగా జర్నలిజం వృత్తిలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల్లో చాలామందికి ఇప్పటికీ సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టుల ఇళ్ల సమస్య పరిష్కారం కోసం ఇప్పటికే వివిధ దశల్లో పోరాటాలు నిర్వహించినప్పటికీ సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం లభించలేదని తెలిపారు. ఈ నేపథ్యంలోనే పాలమూరు నుంచి ప్రజాభవన్ వరకు పాదయాత్ర నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి జర్నలిస్టుల సమస్యలను నేరుగా తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు వివరించారు.ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా పాదయాత్ర నిర్వహిస్తామని, ఇందుకు అవసరమైన అనుమతులు మంజూరు చేసి సహకరించాలని ఎస్పీని కోరారు. పాదయాత్రకు నగర ప్రజలు, మేధావులు, ప్రజా సంఘాలు, వివిధ వర్గాల నుంచి మద్దతు కోరనున్నట్లు తెలిపారు.

**జర్నలిస్టుల భద్రతకు పోలీస్ ప్రొటెక్షన్ అవసరం:**

జాతీయ కమిటీ సభ్యులు పసుపుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. అనేక సంవత్సరాలుగా జర్నలిజం రంగంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులతో పాటు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కొందరు జర్నలిస్టులు అనారోగ్యంతో మృతి చెందిన సందర్భాలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. జర్నలిస్టు కుటుంబాల్లో చాలామంది సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టుల ఇళ్ల సమస్య పరిష్కారం కోసం యూనియన్ ఆధ్వర్యంలో గతంలో చేపట్టిన పోరాటాలను వివరించారు.ప్రస్తుత పాదయాత్ర ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కార మార్గం లభిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పాదయాత్ర సందర్భంగా జర్నలిస్టులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ ప్రొటెక్షన్, అవసరమైన బందోబస్తు కల్పించాలని ఎస్పీ జానకిని కోరారు.

**జర్నలిస్టుల సమస్యలపై ఎస్పీ ఆరా!**

జర్నలిస్టుల వినతిపై జిల్లా ఎస్పీ జానకి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల సమస్యపై వివరాలు అడిగి తెలుసుకున్న ఎస్పీ.. “అందరికీ ఇళ్లు వచ్చాయా? ఇంకా ఇళ్లు రాని వారు కూడా ఉన్నారా?” అంటూ జర్నలిస్టులను అడిగి తెలుసుకున్నారు. పాదయాత్ర నిర్వహణ, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలపై కూడా ఎస్పీ వారితో మాట్లాడినట్లు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న పాదయాత్ర శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహిస్తామని జర్నలిస్టు ప్రతినిధులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మంగళగిరి యాదగిరి, టీజేఎఫ్‌జే జిల్లా కార్యదర్శి మొలకలపల్లి గోపాల్ మహారాజ్, ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కమిటీ సభ్యులు పసుపుల శ్రీనివాస్, ఎం.డి. మోయిజ్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి లింగగళ్ల నరసింహులు తదితరులు పాల్గొన్నారు..

# వలిమా వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదించిన

## - ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు

## - అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్





**ఆలంపూర్ అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణానికి చెందిన అబ్దుల్ మనాన్ ఆహ్వానం మేరకు శనివారం అయిజ పట్టణ కేంద్రంలో ఎస్ ఆర్ ఆర్ కన్వెన్షన్ నందు అబ్దుల్ మనాన్ కుమారుని లిమక్బ్బాల్ వెడ్స్ నూర్ ఈ చేస్మి (ఫాతిమా) గారి వలిమా వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదించిన ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు మరియు అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ , అయిజ మండల బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ వావిలాల రంగ రెడ్డి , బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ క్లాస్ పురం నరసింహారెడ్డి , వేమారెడ్డి , సుందర్ రాజు , భద్రయ్య , నాగన్న గౌడ్ , జొల్లబ్బాయి , శివ , మౌలా , ముక్తర్ , చరణ్ రెడ్డి గ, ఎలియాజార్ , బెంజమేన్ మణికంఠ శేఖర్ , వడ్ల వీరేష్ , అశ్వ పెద్దయ్య , మిగతా కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాచల ప్రభుత్వ పాఠశాలకు మాజీ మంత్రి - శ్రీనివాస్ గౌడ్ అండ

## - సొంత ఖర్చుతో ఇద్దరు ఉపాధ్యాయుల నియామకం.. పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్

**మహబూబ్ నగర్ అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి బ్యూరో ):**

మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలం రాచల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థుల చదువుకు ఇబ్బందులు తలెత్తుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ స్పందించారు. విద్యార్థుల విద్యకు ఆటంకం కలగకుండా ఇంగ్లీష్, సోషల్ స్టడీస్ సబ్జెక్టులకు తన సొంత నిధులతో ఉపాధ్యాయులను ఏర్పాటు చేశారు.గత రెండు నెలలుగా ఆయా సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, ఇదే పాఠశాలలో గతంలో పనిచేసి



పదవీ విరమణ పొందిన ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు బస్వరాజును, సోషల్ స్టడీస్ ఉపాధ్యాయురాలు వసంతను తన సొంత ఖర్చుతో వేతనాలు చెల్లిస్తూ నియమించారు.

**పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్:**

పదో తరగతి విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన స్టడీ మెటీరియల్‌ను శాంత నారాయణ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేశారు. పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు అవసరమైన సహాయాన్ని




అందించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

**ఇంగ్లీష్ మాట్లాడే నైపుణ్యంపై ప్రత్యేక శిక్షణ:**

విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించడంతో పాటు ధైర్యంగా ఇంగ్లీష్ మాట్లాడేలా, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ స్కిల్స్ పెంపొందించుకునేలా ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేయనున్నట్లు మాజీ మంత్రి తెలిపారు. ఇంగ్లీష్ ప్రొఫెసర్ రామేశ్వర్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

**సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ల ఏర్పాటుకు హామీ**

పాఠశాలలో సైన్స్ ల్యాబ్‌కు అవసరమైన సామాగ్రి, కంప్యూటర్లు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మాజీ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన శ్రీనివాస్ గౌడ్ సైన్స్ ల్యాబ్‌కు అవసరమైన సామాగ్రితో పాటు కంప్యూటర్లను కూడా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు తనవంతు సహకారం అందిస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, వార్డు మెంబర్ రాజ గౌడ్, ఉపాధ్యాయులు రాజవర్ధన్ రెడ్డి, ఆంజనేయులు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు దగ్ధం బాధితుని కుటుంబానికి ఆర్థిక చేయూత

**- గూడెం గ్రామంలో సర్వస్వం కోల్పోయిన కుటుంబానికి చేయూత**

**- పూరిగుడిసె ఏర్పాటు చేసిన మేకల సతీష్ యాదవ్,రొడ్డ శేఖర్ యాదవ్**







**చిన్నంబావి,అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని గూడెం గ్రామంలో నెల క్రితం షార్ట్‌సర్క్యూట్‌తో రోడ్డ బిచ్చన్నకు చెందిన ఇల్లు పూర్తిగా దగ్ధమై, ఇంటి సామగ్రి మొత్తం కాలిపోయింది. దీంతో నిరాశ్రయులైన బాధిత కుటుంబానికి గ్రామానికి చెందిన మేకల సతీష్‌యాదవ్, రొడ్డ శేఖర్‌యాదవ్, శ్రీశైలం నిర్వాసితుల సభ్యుడు మేదరి రంగస్వామి మానవతా దృక్పథంతో అండగా నిలిచారు.బాధిత కుటుంబానికి తాత్కాలిక నివాసం కోసం పూరిగుడిసె ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ కొత్త వెంకట్‌రెడ్డి రూ.15 వేలు, మాజీ సర్పంచ్ చక్రవర్తి రూ.10 వేలు, రొడ్డ శేఖర్‌యాదవ్, మేకల సతీష్‌యాదవ్ కలిసి రూ.12 వేలతో గుడిసె ఏర్పాటుకు సహకరించారు. రంగస్వామి కూడా గుడిసె నిర్మాణానికి అవసరమైన సహకారం అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కొత్త వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. విపత్తుల సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. మాజీ సర్పంచ్ చక్రవర్తి మాట్లాడుతూ.. అగ్నిప్రమాదంలో కుటుంబం సర్వస్వం కోల్పోయిందని, ప్రభుత్వం స్పందించి శాశ్వత నివాసం కల్పించాలని కోరారు.మేకల సతీష్‌యాదవ్ మాట్లాడుతూ.. బాధిత కుటుంబానికి తక్షణ అవసరంగా పూరిగుడిసె ఏర్పాటు చేసి కొంతమేర ఊరట కల్పించామని తెలిపారు. రంగస్వామి మాట్లాడుతూ.. తాను కూడా గూడెం గ్రామానికి చెందినవాడినని, బాధిత కుటుంబం పరిస్థితిని చూసి తనవంతు సహాయం అందించానని చెప్పారు.అనంతరం శ్రీశైలం నిర్వాసితులు డాగోజీ రావు, ఎస్. శ్రీనివాసులు, రాఘవేంద్రశెట్టి, సతీష్‌యాదవ్, రంగస్వామి, జాగీర్ బాషా,తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం స్పందించి డబుల్ బెడ్‌రూమ్ లేదా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి శాశ్వతంగా ఆదుకోవాలని గ్రామ నాయకులు కోరారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, శ్రీశైలం నిర్వాసితులు,స్థానికులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం దేశవ్యాప్త ఉద్యమం

**- సమగ్ర కులగణన చేపట్టాలి.. జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి**

**- పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ బిల్లు తీసుకురావాలి : మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్**

**మహబూబ్ నగర్/ హైద్రాబాద్ అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి బ్యూరో ):**

బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడంతో పాటు దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన చేపట్టాలని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. బీసీలకు చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఆల్ ఇండియా ఓబీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం పిలుపు మేరకు హైదరాబాద్ గన్‌పార్క్ వద్ద బీసీ ప్రజాప్రతినిధుల ఫోరం, బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం, బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్, బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం కన్వీనర్ చిరంజీవులు, బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఓ ప్రతులను చించివేసి నిరసన తెలిపారు.

### "80 ఏళ్లు గడిచినా సామాజిక న్యాయం పూర్తికాలేదు"

ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 80 సంవత్సరాలు గడిచినా బీసీలకు సంపూర్ణ సామాజిక న్యాయం అందలేదని అన్నారు. విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో బీసీలు ఇంకా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలంటే వారి జనాభా, సామాజిక-ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన కచ్చితమైన గణాంకాలు అవసరమని అన్నారు. సమగ్ర కులగణన లేకపోవడం వల్ల రిజర్వేషన్ల అమలులో న్యాయపరమైన సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

### కులగణన లేకుండా సామాజిక న్యాయం ఎలా.?

1931లో బ్రిటిష్ పాలనలో కులగణన జరిగిందని గుర్తుచేసిన శ్రీనివాస్ గౌడ్.. స్వాతంత్ర్యం అనంతరం బీసీలకు సంబంధించిన సమగ్ర కులగణన జరగకపోవడం వల్ల ఈ వర్గాలకు నష్టం జరిగిందని అన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా, విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి రంగాల్లో వారి వాటాను నిర్ధారించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీల మాదిరిగానే బీసీలకు సంబంధించిన సమగ్ర గణాంకాలను సేకరించాలని, కులగణనను పారదర్శకంగా, ఎలాంటి తప్పులకు తావులేకుండా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

### చట్టసభల్లో బీసీలకు చట్టబద్ధమైన ప్రాతినిధ్యం కావాలి

విద్య, ఉద్యోగాలతో పాటు రాజకీయ రంగంలోనూ బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు చట్టపరమైన చర్యలు అవసరమని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతోందని, అన్ని రాజకీయ పార్టీలు ఈ డిమాండ్‌పై తమ వైఖరిని స్పష్టం చేయాలని కోరారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించేందుకు పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ బిల్లును తీసుకురావాలని డిమాండ్ చేశారు.

### తెలంగాణలో కుల సర్వే.. రిజర్వేషన్లపై న్యాయపరమైన చర్చ

తెలంగాణలో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వేలో రాష్ట్ర జనాభాలో బీసీల వాటా 56 శాతానికి పైగా ఉన్నట్లు ప్రభుత్వ నివేదిక ఆధారంగా వెల్లడైనట్లు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదించింది. ఆ సర్వే 242 కుల సమూహాలను వివిధ సామాజిక-ఆర్థిక సూచికల ఆధారంగా పరిశీలించింది. ఇదే నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ల పెంపు అంశం తెలంగాణలో చట్టపరమైన వివాదానికీ దారితీసింది. 2025లో స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచే ప్రభుత్వ చర్యలను తెలంగాణ హైకోర్టులో సవాలు చేయగా, రిజర్వేషన్ల పరిమితి, సుప్రీంకోర్టు నిర్దేశించిన ప్రమాణాలు, 'ట్రిపుల్ టెస్ట్' తదితర అంశాలపై న్యాయపరమైన వాదనలు జరిగాయి. ఈ నేపథ్యంలో కులగణన ఆధారంగా బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

### పార్టీలకు శ్రీనివాస్ గౌడ్ పిలుపు



తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంపై బీఆర్ఎస్ పార్లమెంటులో ప్రశ్నించడంతో పాటు మద్దతు ప్రకటించిందని, బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లకు సంబంధించి ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ముందుకు రావాలని కోరారు. అలాగే బీజేపీ కూడా సమగ్ర కులగణన చేపట్టి బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించే చర్యలకు మద్దతు ఇవ్వాలని ఆయన అన్నారు."బీసీల జనాభా ఎంత? వారి సామాజిక, ఆర్థిక పరిస్థితి ఏమిటి? వారి ప్రాతినిధ్యం ఎంత? అనే విషయాలకు కచ్చితమైన గణాంకాలు వచ్చినప్పుడే రిజర్వేషన్లపై సమగ్ర నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది. అందుకే సమగ్ర కులగణన అత్యవసరం" అని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు వట్టే జానయ్య యాదవ్, బీసీ పొలిటికల్ ఫ్రంట్ వైస్ చైర్మన్ ఎస్. దుర్గయ్య గౌడ్, రాష్ట్ర కన్వీనర్లు అయిలి వెంకన్న గౌడ్, ఎర్ర సత్యనారాయణ, బైర శేఖర్, అంబాల నారాయణ గౌడ్, బార్ & రెస్టారెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, లింగేష్ యాదవ్, నీరజ గౌడ్, సుదర్శన్ నేత తదితరులు పాల్గొన్నారు.

# బెక్కెం నేలబిల్కు పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ప్రారంభించిన ఎంఈఓ







**చిన్నంబావి, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి)**

పాఠశాలల్లో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండటం వారి ఆరోగ్యం, చదువుపై సానుకూల ప్రభావం చూపుతుందని చిన్నంబావి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) పి.ఆర్. రాజేందర్‌రావు అన్నారు. శనివారం చిన్నంబావి మండలంలోని బెక్కెం నేలబిల్కు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్‌బీఐ సోషల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్, నూతన మరుగుదొడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రాజేందర్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలలో ఎక్కువ సమయం గడుపుతారని, వారికి పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో లేకపోతే విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడంతో విద్యార్థులకు శుద్ధి చేసిన తాగునీరు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. అలాగే పాఠశాలలో నూతన మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు పరిశుభ్రతతో పాటు సౌకర్యం కలుగుతుందన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపడితే విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో విద్యనభ్యసించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని, తాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దాతలు, సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఎస్‌బీఐ సోషల్ డెవలప్‌మెంట్



ప్రోగ్రామ్ ద్వారా పాఠశాలకు అవసరమైన వసతులు కల్పించడం పట్ల ఎస్‌బీఐ యాజమాన్యానికి ఆయన అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సంస్థలు సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని కోరారు. పాఠశాలకు అవసరమైన వసతులు కల్పించిన ఎస్‌బీఐ యాజమాన్యానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. రవి, ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత,అనుకలి శివరాముడు, శివశంకర్, కరుణాకర్, రామస్వామి, పంచాయతీ కార్యదర్శి గోపాల్ రెడ్డి, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమాల లోగిలిలో వైద్య కుసుమం పులికల్ దళిత విద్యార్థికి - ఎంబీ.బీఎస్ సీట్

## - ఎమ్మార్పీఎస్ నాయకత్వంలో ఘన సన్మానం



**ఆలంపూర్ అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**



జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ మండలం పులికల్ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, ప్రజా ఉద్యమకారుడు తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు పులికల్ ప్రభాకర్ రత్నమ్మ గార్ల రెండవ కుమారుడు సత్యాన్వేష్ ఎంబీ.బీఎస్ కామారెడ్డిప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించాడు. ఇట్టి విషయం తెలుసుకొని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అయిజ ఆర్ అండ్. బిగెస్ట్ హౌస్ శనివారం నందు శాలువా కప్పి పూలమాలతో ఘన సన్మానం చేశారు. అదేవిధంగా తల్లితండ్రుల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని వైద్య వృత్తిలో బీదలకు ఉచిత సేవలు చేయాలని, మానవత విలువలు కలిగి సామాజిక స్మృతి కలిగి ఉండాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఉన్న ఊరిని, తల్లిదండ్రులను మరువకూడదని ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ టిడిపి నాయకులు చిన్న తాండ్రపాడు సుధాకర్ గౌడ్ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆంజనేయులు మాదిగ, ఎస్. పి హనుమంతు రియల్ ఎస్టేట్ , ఉప్పల దేవన్న మాదిగ, ఆర్. అండ్ బి ఉద్యోగి క్రిస్టఫర్, మేడికొండ ప్రశాంత్ మాదిగ, మేడికొండ సత్యరాజు మాదిగ, ఉప్పల జేమ్స్ మాదిగ, కొత్తపల్లి ఏసన్న మాదిగ, కొత్తపల్లి లాజర్ మాదిగ, దన్నాడ ఏసన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.